BHARATH SAMACHAR DIGITAL

15, నవంబర్ 2026, ఆదివారం భారత్ సమాచార్

నూతన వధూవరులను ఆశీర్వదించిన కేటీఆర్



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ కుమార్తె రోషిణి వివాహ వేడుక ఆదివారం హైదరాబాద్‌లోని మేడ్చల్ మండలం మునీరాబాద్‌లో గల అద్వయ కన్వెన్షన్ సెంటర్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. గిరీష్ గౌడ్‌తో రోషిణి వివాహం రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.



ఈ వివాహ వేడుకకు BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు రోషిణి, గిరీష్ గౌడ్‌లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.



అలాగే మాజీ ఉపసభాపతి ఎం. పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి భవిష్యత్ జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. BRS నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సైతం వేడుకలో పాల్గొని నూతన దంపతులకు అభినందనలు తెలిపారు.



పెళ్లి వేడుకకు పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావడంతో కన్వెన్షన్ సెంటర్‌లో సందడి నెలకొంది. పల్లె జితేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అతిథులకు స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో రామాయంపేట PACS చైర్మన్ బాదే చంద్రం, మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, పలువురు జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని రోషిణి–గిరీష్ గౌడ్‌లను ఆశీర్వదించారు.

© 2026 Bharath Samachar